### లడ్డును రాజకీయాలకు వాడడం

# దురదృష్టకరం

- సీఎం చంద్రబాబుకు మంచి బుద్ధి ప్రసాదించాలని ప్రత్యేక పూజలు
- పాల్గొన్న వైఎస్ఆర్సిపి నాయకులు





**ఎమ్మిగనూరు, సెప్టెంబర్ 28 (నవభూమి):** వెంకటేశ్వర స్వామి ప్రసాదం లడ్డు పవిత్రతను దెబ్బతీసేలా రాజకీయ దురుద్దేశంతో అబద్దాలు మాట్లాడిన ముఖ్యమంత్రి చంద్రబాబుకు బుద్ధి వచ్చేలా చేయాలని వెంకట సాయి దేవాలయంలో పూజలు చేసిన వైయస్ఆర్ సిపి యువ నాయకులు బుట్టా ప్రతుల్,రాష్ట్ర అనుబంధ విభాగాల వీరశైవ లింగాయత్ అధ్యక్షులు వై రుద్రగౌడ్, మండల కన్వీనర్ బిఆర్ బసిరెడ్డి, మాట్లాడుతూ, వైసిపి సమన్వయకర్త బుట్టా రేణుక ఆదేశాల మేరకు, వెంకట సాయి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. 100 రోజుల పరిపాలన, విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ నుండి దారి మళ్లించడానికి రాజకీయ దురుద్దేశంతో వైకుంఠ కలియుగ శ్రీ వెంకటేశ్వర స్వామి వారినే వాడుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శ్రీవారి ప్రసాదము లడ్డు తయారీలో వాడే నెయ్యి కల్తీ జరిగిందని రాజకీయ దురుద్దేశంతో అబద్దాలాడిన ముఖ్యమంత్రి చంద్రబాబు ఆపద్దాన్ని కప్పిపుచడానికి తప్పుల మీద తప్పులు చేస్తున్న చంద్రబాబు ఆంధ్రప్రదేశ్ ను మత రాజకీయాలుగా వాడుకుంటున్న చంద్రబాబు నాయుడు స్వామివారి లడ్డు ప్రసాదాన్ని జంతు కొవ్వుతో తయారుచేసిన నెయ్యిని వాడలేదని తిరుమల ఈవో చెప్పిన మాటలు పట్టించుకోకుండా సీఎం చంద్రబాబు, రాజకీయ దురుద్దేశంతో మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పై ఆ తప్పును నెట్టి రాజకీయం చేయడం తగదని, గతంలో ఆ శ్రీవారి సన్నిధి అలిపిరి దగ్గర సీఎం చంద్రబాబుపై జరిగిన సంఘటన లో ఆ శ్రీవారి దయవల్ల బతికి బట్ట గట్టిన బాబు ఈరోజు ఆ శ్రీవారి లడ్డు ప్రసాదాన్ని కల్తి నెయ్యితో తయారు చేశారని శ్రీ వెంకటేశ్వర స్వామి పవిత్రతను దెబ్బతీసేలా అబద్దాలాడడం తగదని అన్నారు. ఈ కార్యక్రమంలో కనకవీడు లక్ష్మి కాంత్ రెడ్డి,మండల కన్వీనర్ శివారెడ్డి గౌడ్,ముగతి విరుపాక్షి రెడ్డి,మున్సిపల్ వైస్ చైర్మన్ నజీర్ అహ్మద్, గడ్డం నారాయణరెడ్డి,మాజీ టౌన్ బ్యాంక్ చైర్మన్ కొమ్ము రాజు, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ మన్సూర్, కౌన్సిలర్లు,కో ఆప్షన్ మెంబెర్స్, నందవరం జడ్పిటిసి చక్రవర్తి,ఎంపీపీలు, జె.సి.ఎస్ కన్వీనర్లు,సర్పంచులు, ఎంపిటిసిలు, వార్డు ఇన్చార్జులు,నాయకులు,ఆయా గ్రామాల నాయకులు,కార్యకర్తలు, అభిమానులు, భక్తాదులు,ప్రజలు పాల్గొన్నారు.


నవభూమి
జిల్లా అనుబంధం
29 సెప్టెంబర్,2024 ఆదివారం | పేజీలు:4
www.epaper.navabhoomi.in


### మన ఇళ్ళు - మన గౌరవంపై లబ్దిదారులకు

# అవగాహన



ఎంపీడీవో అబ్దుల్ రహీం

**పెద్దపంజాణి-నవభూమి సెప్టెంబర్ 28** (పెద్దపంజాణి) పలమనేరు నియోజకవర్గ నందు రాష్ట్ర ప్రభుత్వం, గృహ నిర్మాణశాఖ ఆదేశాల మేరకు మండలంలోని కోగిలేరు గ్రామపంచాయతీ సమీపంలో గల హౌసింగ్ కాలనీలో శనివారం మన ఇల్లు మన గౌరవం కార్యక్రమంపై లబ్ధిదారులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో అబ్దుల్ రహీం మాట్లాడుతూ హౌసింగ్ కాలనీలో, సొంత స్థలం ఉన్నవారికి గతంలో ప్రభుత్వం ద్వారా ఇల్లు మంజూరయ్యాయని అయినా ఇప్పటివరకు నిర్మాణాలు పూర్తిస్థాయిలో చేయలేదని త్వరితగతిన లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణాలను పూర్తిచేయాలని సూచించారు. డ్వాక్రా సంఘాలలో ఉన్న సభ్యులకు ఇళ్ల నిర్మాణాల కొరకు పొదుపు ఖాతాల నుండి రుణాలు కూడా మంజూరు చేస్తారని ఆ డబ్బుతో పనులను ప్రారంభించాలన్నారు. సర్పంచ్ రమేష్ బాబు మాట్లాడుతూ నిరుపేదలకు ప్రభుత్వం ఇళ్ల స్థలాలతోపాటు గృహాలను కూడా మంజూరు చేసిందని అయితే లబ్ధిదారులందరూ అలసత్వం ప్రదర్శిస్తున్నారని ఇప్పటికైనా పూర్తిస్థాయిలో ఇళ్ల నిర్మాణపు పనులు చేపట్టాలని సూచించారు. హౌసింగ్ కాలనీలో ఇల్లు పూర్తయిన వెంటనే ప్రభుత్వం మౌలిక సదుపాయాలను కూడా కల్పిస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా కోగిలేరు చెందిన ముగ్గురు లబ్ధిదారులతో పొదుపు సంఘాల నుండి నగదు అప్పుగా తీసిఇవ్వాలని కోరడంతో ఎంపీడీవో సంబంధిత పొదుపు ఖాతాల నుండి నగదు వారికి అప్పుగా మంజూరు చేయాలని సంఘమిత్రకు సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి చిన్న రెడ్డమ్మ, హౌసింగ్ ఏఈ చంద్రశేఖర్, పంచాయతీ కార్యదర్శి మహేశ్వర్, సచివాలయ సిబ్బంది వనజ, నజీర్ భాష, జ్యోతిస్వరూప్, వాణి, టెక్నికల్ అసిస్టెంట్ పల్లవి, అజిత, మాజీ సర్పంచ్ శివయ్య, నాయకులు నాగేశ్వరరావు వెంకటరమణ, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## విప్లవ చైతన్యానికి మారుపేరు భగత్ సింగ్



## క్రీడాకారులకు క్రీడాదుస్తుల పంపిణీ



**కోసిగి సెప్టెంబర్28 (నవభూమి )** కోసిగి కబడ్డీ జట్టుకు కోసిగి జిల్లా పరిషత్ బాయ్స్ హై స్కూల్లో పనిచేస్తున్న స్కూల్ అసిస్టెంట్ మ్యాథ్స్ జి మహేష్ కుమార్ కబడ్డీ జట్టుకు తన వంతు సహాయంగా టీమ్ కు జెర్సీలు స్పాన్సర్ చేయడం జరిగింది. ఈ జెర్సీలు హెచ్ఎం ఖలీల్ అహ్మద్ ఆధ్వర్యంలో పంపిణీ కార్యక్రమం జరిగింది. ఇందుకు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మరియు పాఠశాల బృందం మహేష్ కుమార్ గారఅభినందనలు తెలియజేశారు.

## ఘనంగా జనసేన యువ నాయకులు సూర్య మోహన్ నాయకులు జన్మదిన వేడుకలు

**ఉప్పలగుప్తం(నవభూమి)** ఉప్పలగుప్తం గ్రామపంచాయతీ పరిధి జనసేన సీనియర్ యువ నాయకుడు చిక్కం సూర్యమోహన్ 48 వ జన్మదిన వేడుకలు ఆయన స్వగృహం నందు శుక్రవారం కుటమి నాయకులు కార్యకర్తల సమక్షంలో ఘనంగా జరిగింది ఈ కార్యక్రమంలో అంబేద్కర్ కోనసీమ జిల్లా రైస్ మిల్ అసోసియేషన్ అధ్యక్షులు దేశం శెట్టి లక్ష్మీనారాయణ, పెయ్యాల దుర్గారావు, రవణం మధు, ఆకుల సూర్య మూర్తి, మధుర నరసింమూర్తి, వార్డు సభ్యులు చిక్కం రాము, చిక్కం ప్రసాద్, గ్రామ కమిటీ అధ్యక్షులు చిక్కం కాసు, సలాది శ్రీనివాసరావు, నామాడి వెర్రియ్య, నూకల వేణు, రాయి శివ, సుద ప్రసాద్ , పిల్ల శ్రీకాంత్ ,కుంచే రాజేష్, కుంచె మోహన్, మధుర శ్రీను, మధుర నాగార్జున,నాగ బత్తుల కొండబాబు, మధుర రాజేష్, చిక్కం రాజా, సలాది శివ తదితరులు పాల్గొన్నారు





### విప్లవ చైతన్యానికి మారుపేరు

# భగత్ సింగ్




**కోసిగి. సెప్టెంబర్28 (నవభూమి)** కోసిగి సిపిఐ పార్టీ కార్యాలయం నందుఏ ఐ ఎస్ ఎఫ్ ౹ ఏ ఐ వై ఎఫ్ ఆధ్వర్యంలో భగత్ సింగ్ 117వ జయంతి వేడుకలు నిర్వహించడం జరిగింది. భగత్ సింగ్ చిత్రపటానికి సిపిఐ గోపాల్, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఎస్. వీరేష్, ఏఐవైఎఫ్ తాలూకా కార్యదర్శి ఎం. రాజు, ఏఐవైఎఫ్ తాలూకా ఉపాధ్యక్షులు ఏ. జీవన్ పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతీయ విద్యార్థులలో, యువకులలో స్వతంత్ర కాంక్ష నింపిన వీరుడు, భరతమాత దాస్యపు శృంకాలాలు నుండి విముక్తి చేయడం కోసం తన ప్రాణాలు సైతం లెక్కచేయకుండా దివికేగిన నిప్పు కణిక భగత్ సింగ్ అని వారు కొనియాడారు. 23 ఏళ్ల వయసులోనే ఉరిశిక్ష పడుతుందని తెలిసిన భగత్ సింగ్ చేసిన సాహసం అసామాన్యం ఇలాంటి విప్లవ చైతన్యానికి మారుపేరుగా ఉన్నటువంటి భగత్ సింగ్ ను ఇప్పటి విద్యార్థులు, యువకులు ఆదర్శంగా తీసుకోని నేడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్నటువంటి విధానాలకు వ్యతిరేకంగా పోరాటం చేయాలని వారు పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం సంవత్సరానికి రెండు కోట్లు ఉద్యోగాలు ఇస్తామని చెప్పి నిరుద్యోగులను మోసం చేశారని వారు తెలిపారు. భగత్ సింగ్ నేషనల్ ఎంప్లాయిమెంట్ గ్యారెంటీ యాక్ట్ ను ఏర్పాటు చేసి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని వారు కేంద్ర ప్రభుత్వమును డిమాండ్ చేశారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తామన్న ఆరు గ్యారెంటీలలో యువతకు సంబంధించిన నిరుద్యోగ భృతి గురించి మాట్లాడకపోవడం విడ్డూరమని వారన్నారు. విశాఖ ఉక్కు కర్మాగారాన్ని ప్రైవేట్ పరం కాకుండా రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత వహించాలని వారన్నారు. అందరికీ నైపుణ్యం కలిగినటువంటి విద్య, మెరుగైన వైద్యం, ఉద్యోగ, ఉపాధి అవకాశాల కల్పనకై ప్రతి ఒక్కరు భగత్ సింగ్ జయంతిని స్ఫూర్తిగా తీసుకొని ఉద్యమించాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి, యువజన సంఘం నాయకులు విజయ్, శివ, మల్లికార్జున, మస్తాన్, గణేష్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

### ఎమ్మెల్సీ కుడిపూడిపై

# దళిత సంఘాల ఆగ్రహం

- దళితులపై విషం గక్కడం మానుకోవాలని హితవు
- దళిత ఐక్యవేదిక ఆధ్వర్యంలో కలెక్టర్‌కు వినతి

**అమలాపురం (నవ భూమి)** అమలాపురంలో కులాల మధ్య వైశ్యామ్యాలు రెచ్చగొట్టి దళితులకు వ్యతిరేకంగా కుట్రలు చేసి ఎమ్మెల్సీ పదవి తెచ్చుకున్న కుడుపూడి సూర్యనారాయణ రావు ఇప్పటికైనా దళితులపై విషం గక్కడం మానుకుని ఒక ప్రజాప్రతినిధిగా అన్ని వర్గాలను సమానంగా చూసే బాధ్యత మరువకుండా నడుచుకోవాలని దళిత సంఘాలు హితవు పలికాయి శుక్రవారం సోషల్ మీడియాలో ఎమ్మెల్సీ కుడిపూడి విడుదల చేసిన వీడియోలో సుప్రీంకోర్టు ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టంపై తీర్పు ఇచ్చిందని తప్పుడు ప్రచారం చేస్తూ చేసిన వాక్యలపై దళిత సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తూ శనివారం సాయంత్రం ఈదరపల్లి డాక్టర్ అంబేద్కర్ కమ్యూనిటీ భవనంలో దళిత ఐక్యవేదిక ఆధ్వర్యంలో అత్యవసర సమావేశం జరిగింది ఈ సమావేశంలో దళిత ఐక్యవేదిక కన్వీనర్ జంగా బాబురావు కార్యదర్శి ఇసుకపట్ల రఘుబాబు ట్రెజరర్ గెడ్డం సురేష్ బాబు రేవు తిరుపతిరావు పాలమూరి మోహన్ బాబు లు మాట్లాడుతూ తన స్వార్థ రాజకీయ లబ్ధి కోసం కుడుపూడి సూర్యనారాయణ రావు ఊసరవెల్లిలా అనేక రాజకీయా పార్టీ లు మారుతూ వచ్చాడని తన జాతికి ద్రోహం చేస్తూ ఇతర కులాల మధ్య వైశమ్యాలు రెచ్చగొట్టడం పనిగా పెట్టుకుని ప్రస్తుతం దళితుల పై విషం గక్కడం విద్వేషాలు రగిలించడం చేస్తున్నారని ఆరోపించారు ఇవ్వని తీర్పును ఇచ్చారని తప్పుడు ప్రచారం చేస్తూ కోనసీమ అల్లర్లలో దోషులను విడుదల చేయాలనడం సిగ్గుచేటని అన్నారు అమలాపురం అల్లర్లను రెచ్చగొట్టి ప్రోత్సహించింది మీరు కాదా అని ప్రశ్నించారు ఇప్పటికైనా ఒక ప్రజాప్రతినిధిగా అన్ని కులాలను సమానంగా చూస్తూ వ్యవహరించాలని లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా దళితులందరూ ఐక్యంగా ఉద్యమం తీవ్రత గురించి ఎమ్మెల్సీ కుడుపూడి కి బుద్ధి చెబుతామని హెచ్చరించారు అనంతరం జిల్లా కలెక్టర్ రావిలాల మహేష్ కుమార్ అని కలిసి ఎమ్మెల్సీ కుడుపూడి సూర్యనారాయణ రావు చేసిన వ్యాఖ్యలపై తప్పుడు ప్రచారంపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు ఈ కార్యక్రమంలో ములపర్తి సత్యనారాయణ సాపే బాలరవి ఊటాల వెంకటేష్ కాశి వెంకట్రావు నాగబత్తుల ప్రసాద్ రావు కడిమి అర్జున్ రొక్కల సత్యనారాయణ వజ్రపు శ్రీను కడిమి వెంకన్న బాబు ముత్తబత్తుల శ్రీనివాస్ పరమట సింగ్ మెట్టి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు





## ఉప్పలగుప్తం ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన చలమల రాజేష్



**ఉప్పలగుప్తం (నవభూమి)** గతంలో అమలాపురం. తాలూకా ఐ పోలవరం ఎస్సైగా పనిచేశారు శనివారం మండలానికి చెందిన పలువురు రాజకీయ నాయకులు, కలిసి అభినందనలు తెలియజేశారు రాజేష్ మాట్లాడుతూ శాంతిభద్రత విషయంలో వెనక తగ్గి ప్రసక్తి లేదని, వచ్చేనెల 3 నుంచి జరిగే దసరా మహెూత్సవ కమిటీలు తప్పకుండా పోలీస్ పర్మిషన్ తీసుకోవాలని, మండలంలో ట్రాఫిక్, సమస్యలపై నిరంతరం కృషి చేస్తానని ఎస్సై రాజేష్ తెలియజేశారు

## సిఎం చంద్రబాబుకు మంచి బుద్ధిని ప్రసాదించు స్వామి

### సిఎం తీరుకు నిరసనగా పొదలకుంటలో ప్రాయశ్చిత్త పూజలు చేపట్టిన వైసిపి నాయకులు



**కౌతాళం, సెప్టెంబర్28(నవభూమి న్యూస్):** కౌతాళం మండలంలోని నదిచాగి, పొదలకుంట, కుంబులూరు క్యాంప్-1, కాత్రికి, రాజనగర్ తదితర అన్ని గ్రామాలలో ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి అదేశాల మేరకు వివిధ ఆలయాల్లో వైసిపి నాయకులు శనివారం ప్రాయశ్చిత్త పూజలు నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్సీపీ జాతీయ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు,మంత్రాలయం ఎమ్మెల్యే శ్రీ వై బాలనాగి రెడ్డి ఆదేశాల మేరకు దేశంలోనే అత్యంత పేరుపొందిన తిరుమల తిరుపతి దేవస్థానం వారి పవిత్రమైన లడ్డూ పై రాజకీయ లబ్ధి కోసమే చంద్రబాబు నాయుడు చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసనగా కౌతాళం లోని శ్రీ వెంకటేశ్వర దేవాలయం నందు ప్రాయశ్చిత్త పూజలు నిర్వహించడం జరిగిందన్నారు.తిరుమల లడ్డు వివాదంలో రాజకీయం చేయడం మంచిది కాదని తెలియజేశారు. రాష్ట్రంలో నీచ రాజకీయాలు చేస్తున్న సిఎం చంద్రబాబుకు మంచి బుద్ధి ప్రసాధించాలని వారు భగవంతుడిని ప్రార్థించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ దేశాయ్ ప్రహ్లాద ఆచారి, పిఏ వెంకటరామిరెడ్డి , సర్పంచ్ పాలిదినకర్ , వైస్ ఎంపీపీ బుజ్జి స్వామి ,ఉప సర్పంచ్ తిక్కయ్య, మాజీ సర్పంచ్ అవతారం, మైనార్టీ నాయకులు సమద్, భీమా యూత్ లీడర్ భీమేష్,మాజీ చైర్మన్ వడ్డే రాము,వడ్డే హుసేని,అంజి, మహేంద్ర మమ్మద్,వార్డ్ మెంబర్ రామకృష్ణ పాల్గొన్నారు.

## భగత్ సింగ్ ఆశయ సాధనకు కృషి చేద్దాం

**కౌతాళం, సెప్టెంబర్ 28(నవభూమి న్యూస్)** స్వాతంత్ర్య సమరయోధుడు సర్దార్ భగత్ సింగ్ ఆశయాలను సాధించాలని ఏఐఎస్ఎఫ్ మండలాధ్యక్షుడు సాయివర్మ పిలుపునిచ్చారు. ఈ మేరకు శనివారం భగత్ సింగ్ 117వ జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సాయివర్మ మాట్లాడూత భగత్ సింగ్ యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు. బ్రిటీష్ వాదుల గుండెల్లో భగత్ సింగ్ సింహస్వప్నమని చెప్పారు. బ్రిటీష్ వారిని ఎదురించి ఉరికొయ్యను ముద్దాడి అమరుడయ్యాడన్నారు. భగత్ సింగ్ సేవలు మరువలేనివని, ప్రతిఒక్కరూ ఆయన అడుగుజాడల్లో నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సంతోష్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ డేవిడ్, మండల కార్యదర్శి హనుమేష్, జిల్లా ఉపాధ్యక్షుడు గురుబసవరాజ్, మండల ఉపాధ్యక్షుడు గంగారాం,శివశంకర్, విజయకుమార్, చరణ్, మహేష్, ఖాదర్ బాషా తదితరులు పాల్గొన్నారు.




### చెన్నకేశవ విశాల సహకార సంఘం

# మహాజనసభ

- చెరువు మధ్యలో గోడౌన్ నిర్మించి సంఘానికి నష్టం చేయాలని చూశారు
- రాష్ట్ర రైతు సంఘాల సమైక్య కార్యదర్శి వేములపల్లి శ్రీనివాసరావు

**హనుమాన్‌జంక్షన్, సెప్టెంబర్ 28 :** బాపులపాడు మండలం వేలేరు గ్రామంలో చెన్నకేశవ విశాల సహకార సంఘం మహాజనసభ సమావేశం నిర్వహించారు. శనివారం జరిగిన ఈ కార్యక్రమంలో కృష్ణా జిల్లా సెంట్రల్ కోపరేటివ్ బ్యాంక్ సీఈఓ శ్యామ్ మనోహర్ అదేవిధంగా రాష్ట్ర రైతు సంఘాల సమైక్య కార్యదర్శి వేములపల్లి శ్రీనివాసరావు ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. పర్సన్ ఇంచార్జి ఎన్. హరినాథ్ బాబు అధ్యక్షత వహించినటువంటి సమావేశంలో వేములపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈ సొసైటీ వ్యాపార పరంగా చాలా తక్కువ వ్యాపారం చేయడం వలన సొసైటీ అభివృద్ధి చెందలేదని అట్లాగే సరైనటువంటి అనుమతులు లేకుండా అక్రమ కట్టడాలుగా 40 లక్షల రూపాయలతో సాగునీటి చెరువు అయినటువంటి చిన్నమల్లమ్మ కుంట చెరువు మధ్య భాగంలో గోడౌన్ నిర్మించి సంఘానికి చాలా నష్టం చేయాలని చూశారు. దీనిపై మా గ్రామ ప్రముఖుడైనటువంటి అవిర్నేని భవాని శంకర్ హైకోర్టుకు వెళ్లి దానికి ఎటువంటి చెల్లింపులు జరగకుండా నిలుపుదల చేయడం జరిగిందని అన్నారు. అందుకు వారిని అభినందిస్తున్నామని చెప్పారు. అట్లాగే అగ్రికల్చర్ సొసైటీ అయినటువంటి సహకార సంఘాన్ని ఇన్కమ్ టాక్స్ పేరుతో 67 లక్షల రూపాయలు కట్టించడం జరిగింది. దీని మీద కోర్టుకు వెళ్లి ఆ డబ్బులు వచ్చే వరకు కూడా పూర్తిస్థాయిలో పని చేస్తామని తెలియజేశారు. అట్లాగే లోన్లుగానే ఉండి ఎస్బి అకౌంట్సు ఫిక్స్ డిపాజిట్ తో పాటుగా ఎక్కడైతే సర్వీస్ బాగుంటుందో ఆ సొసైటీ గాని, ఆ బ్యాంక్ గాని మరింత అభివృద్ధి చెందే అవకాశం ఉందని తెలియజేశారు. గత ఐదు సంవత్సరాలలో ఈ సొసైటీలో కెపాసిటీ ఉన్నప్పటికీ కూడా ఎరువుల్ని అందుబాటులో ఉంచలేకపోవుట చేత ఈ గ్రామం యొక్క డబ్బు కోట్ల రూపాయలు పక్కనే ఉన్నటువంటి ఇతర సొసైటీలకు వెళ్లి ఎరువులు తెచ్చుకోవాల్సిన పరిస్థితి కలిగింది. అట్లాగే గత ప్రభుత్వంలో రైతుల కళ్ళల్లో ధాన్యం పట్టుకుపోయి చెల్లించకుండా ఉన్నటువంటి బకాయిని ఈ ప్రభుత్వ%శీ% వచ్చిన తర్వాత రెండు నెలల్లోనే 1647 కోట్ల రూపాయలు కూటమి ప్రభుత్వం చెల్లించడం జరిగింది. అట్లాగే 203 అన్న క్యాంటీన్లను గత ప్రభుత్వం విధ్వంసం చేస్తే మళ్ళీ ఇప్పటికే 175 అన్న క్యాంటీన్లను పునః ప్రారంభించడం జరిగింది. తరువాత ఒకటవ తేదీనే 6644000 మందికి పెన్షన్ ఇవ్వడం జరుగుతుంది. సుమారు 6 లక్షల మందికి పైగా ఉద్యోగులకు ఒకటో తారీకున జీతం ఇచ్చి ఒక నెల ఇంక్రిమెంట్ కూడా ప్రభుత్వ ఉద్యోగులకు ఇవ్వడం ప్రభుత్వం యొక్క విశేషమైన పనులుగా తెలియజేసుకుంటున్నాం. నీరు చెట్టు బిల్లులు కూడా సుమారు 800 కోట్లు బకాయిలు ఉంటే వెయ్యి మంది పైగా పనిచేసినటువంటి వాళ్ళు తెలుగుదేశం పార్టీ ద్వారా హైకోర్టుకు తీసుకెళ్లి వాళ్ళతో ఇప్పించటం జరిగింది. దాంట్లో భాగంగా 285 కోట్లు చెల్లించారు. అట్లాగే ప్రస్తుతం మొన్న జరిగినటువంటి వరదల్లో ఎంతోమంది నిరాశ్రయులయ్యారు. 11 లక్షల 47 వేల క్యూసెక్కుల అతి పెద్ద వరదొచ్చినప్పటికీ కూడా ప్రభుత్వ యంత్రాంగాన్నంత ఒక తాటి మీద తీసుకొచ్చి ముఖ్యమంత్రి చంద్రబాబు మరియు గన్నవరం శాసన సభ్యులైన యార్లగడ్డ వెంకట్రావు పూర్తిస్థాయిలో నిర్విరామంగా పనిచేసి నిరాశ్రయులను ఆదుకోవడం జరిగింది. అట్లాగే ఏ ప్రభుత్వం కూడా ఇవ్వలేని విధంగా 25 వేల రూపాయలు చొప్పున ఒక్కొక్క ఇంటికి మరియు ఏకరా కి 10,000 రూపాయలు చొప్పున పంట నష్టం చెల్లించటం జరిగింది. ఈ ప్రభుత్వం మీద నమ్మకంతో ఎంతో అనుభవమైనటువంటి ముఖ్యమంత్రి మీద పూర్తిస్థాయి నమ్మకంతో ఇప్పటికి 400 కోట్ల రూపాయలు ప్రజలు విరాళంగా ఇచ్చారంటే ఇది ప్రపంచ స్థాయిలో ఇంతవరకు ఎక్కడ జరగలేదు. ప్రత్యేకించి భారతదేశంలో ఆ విధంగా పెద్ద ఎత్తున విరాళాలు ఇచ్చినటువంటి సంఘటన మనం చూడలేదని తెలియజేశారు. అట్లాగే సంఘ సిబ్బంది ఎవరైనా సరే నిజాయితీతో పని చేయాలని అట్లా చేయలేని వాళ్ళు వెళ్లిపోవచ్చు అని చెప్పి నిర్మొహమాటంగా సభా ముఖంగా చెప్పారు. ఈ సంఘాన్ని మనందరం కలిసి మరింత అభివృద్ధి చేసుకుందామని తెలియజేశారు. జరిగినటువంటి అక్రమ నిర్మాణాన్ని హాజరైన సభ్యులు మరియు రైతులు ముక్త కరంతో వ్యతిరేకించారు. సీఈఓ మాట్లాడుతూ ఈ సంఘంలో కెపాసిటీ ఉన్నప్పటికీ కూడా గోడౌన్ లలో పూర్తిస్థాయిలో ఎరువులు లేవని రైతులు చెపుతున్నారు. అతి త్వరలో మీకు అవసరమైనటువంటి అన్ని రకాల ఎరువులు కూడా పూర్తిస్థాయిలో అందుబాటులో ఉంచుతామని తెలియజేశారు. అట్లాగే వన్ టైం సెటిల్మెంట్ ని అవకాశమున్న వాళ్ళని తప్పనిసరిగా ఉపయోగించుకోవాలని మరియు డిపాజిట్లు గనుక సహకార సంఘం వేస్తే ఇతర కమర్షియల్ బ్యాంకుల కన్నా కూడా 0.95 శాతం ఎక్కువ ఇక్కడ వడ్డీ ఇస్తామని, సీనియర్ సిటిజన్లకు కూడా అవకాశం ఉందని తెలియజేశారు. అట్లాగే ప్రస్తుత ఉన్నటువంటి గన్నవరం ఎమ్మెల్యే సెంట్రల్ బ్యాంక్ చైర్మన్ గా ఉన్న సమయంలో ఏర్పాటు చేసినటువంటి కొత్త స్కీములైనటువంటి రైతు నేస్తం, రైతు మిత్ర వలన కృష్ణా డిస్ట్రిక్ట్ సెంట్రల్ బ్యాంకు దేశంలోనే మూడవ అతిపెద్ద బ్యాంక్ ఏర్పాటు అయింది. 800 కోట్ల పైగా డిపాజిట్లు ముందంజలో ఉంది. భారతదేశంలో దానికి వారు చేసిన కృషి మరియు ఈ జిల్లా వాసులు అందించిన కృషి చాలా గొప్పదని చెప్పారు. జరిగినటువంటి గోడౌన్ నిర్మానంలో ఆనాటి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం వల్లనే గాని మేమెవరము కూడా ప్రత్యేకించి దానిమీద ఎటువంటి నిర్ణయాలు చేయలేదు. మీ మహాజన సభ ద్వారా మీరు ఏదైతే ఈ రోజు తీర్మానం చేయిస్తారో దానికి పూర్తిగా కట్టుబడి ఉంటామని మీకు ఎవరికీ తెలియకుండా ఒక రూపాయి కూడా నిర్మాణానికి చెల్లించమని, 67 కోట్ల రూపాయలు ఇన్కమ్ టాక్స్ చెల్లించిన దాన్ని మళ్ళీ వెనక్కి తీసుకురావడానికి మా వంతు మేము కృషిచేసి ఈ సొసైటీని ఎప్పుడూ కూడా మేము మరింత అభివృద్ధి చేయడానికి కృషి చేస్తామన్నారు.ఇంకనూ ఈ సమావేశంలో గ్రామ ప్రముఖులు అవిర్నేని భవాని శంకర్ హైకోర్టుకెళ్లి స్టే తీసుకొచ్చినందుకు గ్రామస్తులు సన్మానం చేశారు. అలాగే మాజీ అధ్యక్షుడు కోడూరు వెంకట కృష్ణారావు, తుమ్మల అంజిబాబు, కలపాల రాధాకృష్ణ మరియు కేడీసీసీ బ్యాంక్ చీఫ్ మేనేజర్, మిల్క్ సొసైటీ అధ్యక్షులు దోనవల్లి రామారావు, సిఈఓ రామ్ నాయక్, క్యాషీర్ మధుబాబు, గ్రామస్తులు, గ్రామ పార్టీ అధ్యక్షులు కాజా సురేష్, కార్యదర్శి అంగడాల సీతారామస్వామి, రాచప్రోలు సతీష్, శ్రీకాకుళపు రాజేష్, స్టేట్ ఎస్టీ సెల్ సభ్యులు బాణావతుల స్వామి, మాజీ ఎంపీటీసీ సభ్యులు గోళ్ళ శివనాగమల్లేశ్వరరావు, ఆవిర్మేని ప్రసాద్, పోలగాని విజయ్ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా ఐదు సంవత్సరాల తర్వాత జనరల్ బాడీ జరగటం వలన కోపరేటివ్ సొసైటీలో జరిగిన అవకతవకలు అన్నీ కూడా నిగ్గదీసి అడగాలనే ఉద్దేశంతో రెండు గ్రామాల నుంచి చాలా పెద్ద ఎత్తున సభ్యులు రైతులు గ్రామస్తులు పాల్గొన్నారు.



# జిల్లాస్థాయి అండర్-17 కబడ్డీ పోటీలకు విద్యార్థి ఎంపిక

### విద్యార్థిని అభినందించిన హెచ్ఎం ఉపాధ్యాయులు



**కౌతాళం, సెప్టెంబర్ 28, (నవభూమి న్యూస్)** జిల్లా స్థాయి అండర్-17 కబడ్డీ పోటీలకు మండలంలోని నదిచాగి పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థి కటిక రాజభక్ష ఎంపికయ్యాడని హెచ్ఎం పంపాపతిగౌడ తెలిపారు. ఈ మేరకు శనివారం స్థానిక పాఠశాలలో విద్యార్థి రాజభక్షను అభినందించారు. ఈ సందర్భంగా హెచ్ఎం మాట్లాడుతూ తమ పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు క్రీడల్ల రాణించేలా శిక్షణ ఇస్తున్నట్లు చెప్పారు. విద్యార్థి జిల్లా స్థాయి క్రీడా పోటీలకు ఎంపిక కావడం సంతోషంగా ఉందన్నారు. క్రీడల్లో రాణించే విద్యార్థులకు మంచి భవిష్యత్ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పీఈటీ రాఘవేంద్ర, విద్యార్థి తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు విద్యార్థిని అభినందించారు.

# అనకాపల్లి జిల్లా వైసిపి అధ్యక్షునికి ఘన సత్కారం



**మాడుగుల సెప్టెంబర్ 29 నవభూమి** మాడుగుల నియోజక వర్గం మాజీ ఎమ్మెల్యే , రాష్ట్ర మాజీ ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు ని అనకాపల్లి జిల్లా అధ్యక్షుని గా పార్టీ అధిష్ఠానం నియమించింది. ఈ సందర్భంగా నియోజక వర్గ కేంద్రం మాడుగుల లో స్థానిక వెంకటేశ్వర స్వామి ఆలయం లో ఘనంగా సత్కరించారు. జిల్లా అధ్యక్ష హెూదాలో ఆయన నియోజక వర్గానికి రావడం తో నాలుగు మండలాల్లోని పార్టీ శ్రేణులు ఆయన ను స్వాగతించి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరూ అధైర్య పడవద్దని మంచి రోజులు ముందు రాబోత్తునాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమం లో నాలుగు మండలాల్లోని పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# మోటార్ సైకిల్ దొంగతనం చేసిన దొంగలను పట్టుకున్న వీరవల్లి పోలీసులు

**హనుమాన్ జంక్షన్-నవభూమి :** బాపులపాడు గ్రామంలో విఆర్వో గా పనిచేస్తున్న ఆర్నేపల్లి చైతన్య కుమార్ గురువారం ఉమామహేశ్వరపురంలోని తన ఇంటి ముందు ఉన్న ఎపీ 16 యఫ్ ఎల్ 2503 మోటార్ సైకిల్ కనిపించక పోవడంతో వీరవల్లి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా సదరు ఫిర్యాదు పై వీరవల్లి ఎస్ఐ శ్రీనివాస్ కేసు నమోదు చేశారు. అనంతరం హనుమాన్ జంక్షన్ సిఐ పర్యవేక్షణలో సదరు కేసులో ముద్దాయిలు అయినా బడుగు ప్రభు కుమార్, షేక్ నిరీక్షణ్ అను ఇద్దరూ వ్యక్తులను శనివారం అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి రెండు మోటార్ సైకిళ్ళు , ఒక సెల్ ఫోను స్వాధీనపరచుకుని వారిని అరెస్ట్ చేశారు. వారిని విజయవాడ మెజిస్ట్రేట్ వద్ద హాజరపరచగా వారం రోజులు జ్యుడీషియల్ రిమాండ్ విధించినట్లు ఎస్ఐ శ్రీనివాస్ పేర్కొన్నారు.

# తప్పుడు ఆరోపణలు చేస్తున్న వారికి బుద్ధి చెప్పాలన్న జిల్లా వైసిపి అధ్యక్షులు బూడి

### తిరుపతి లడ్డు ప్రచారంపై మండిపడ్డ బూడి



**మాడుగుల సెప్టెంబర్ 29 నవభూమి** మాడుగుల నియోజక వర్గం మాజీ ఎమ్మెల్యే బూడి ముత్యాల నాయుడు అనకాపల్లి జిల్లా వైసిపి అధ్యక్షుని గా పార్టీ అధిష్ఠానం నియమించింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుని హెూదాలో మొదటి సారి నియోజక వర్గానికి రావడం జరిగింది. నియోజక వర్గం లోని స్థానిక వెంకటేశ్వర స్వామి ఆలయం లో స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ క్రమం లో నాలుగు మండలాల్లోని పార్టీ నాయకులు కార్యకర్తలు బూడి కలుసుకొని ఆయనకు శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రశాంతంగా ఉన్న ఆంధ్ర రాష్ట్రాన్నీ తిరుపతి వేంకటేశ్వరుని లడ్డు పేరు తో దుష్ప్రచారం చేస్తున్నారని ధ్వజమెత్తారు. అలా దుష్ప్రచారం చేస్తున్నావారికి తగిన బుద్ధి చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. లడ్డు వ్యవహారం పై జరుగుతున్న ప్రచారం విచారకరమని , భక్తుల మనోభావాలను దెబ్బతీసేలా ప్రచారం చేస్తున్న వారికి మంచి బుద్ధి ప్రసాదించాలని కోరుకుంటున్నట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమం లో నియోజక వర్గం నాలుగు మండలాల్లోని నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# బీడు భూములను సాగులోకి తెద్దాం

**తనకల్లు,-నవభూమి:** మండలంలోని తవళం, గేమేనాయక్‌తండా, మల్లిరెడ్డిపల్లి, చీకటిమానుపల్లి పంచాయతీల్లో ఎంపిక చేసిన 19 గ్రామాల్లో బీడు భూములను సాగులోకి తేవడానికి రైతులు కృషి చేయాలని జన జాగృతి సంస్థ అధ్యక్షుడు బలరాం సూచించారు. శుక్రవారం మండలంలోని నక్కలరాళ్లతండాలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బీడు భూములను సాగులోకి తీసుకొచ్చే కార్యక్రమం చేపట్టామని, అన్నదాతలు ఈ గ్రామాల్లో బీడు భూములను సాగులోకి తీసుకురావడానికి జనజాగృతి సిబ్బందిని సంప్రందించాలని అన్నారు. జనజాగృతి ఆధ్వర్యంలో ఎంపిక చేసిన రైతులకు ఉచితంగా ఉలవలు ఇవ్వడంతో పాటు, పంట సాగు చేయడానికి అవసరమైన ట్రాక్టర్ ఖర్చులనూ సంస్థే భరిస్తుందని చెప్పారు. సిబ్బంది ఇప్పటికే గ్రామాల్లో పర్యటించి వివరాలు సేకరిస్తున్నారన్నారు. నక్కరాళ్లతండా, నడిమికుంటపల్లి గ్రామాల వద్ద ఉలవలు సాగుచేస్తున్నట్లు పేర్కొన్నారు. మిగిలిన గ్రామాల్లో వెంటనే ఉలవలు సాగుచేసేలా చర్యలు చేపట్టాలన్నారు. ఆర్‌డబ్ల్యూఐ ప్రాజెక్టులో భాగంగా ఈ యేడాది వెయ్యి ఎకరాల్లో ఉలవలు సాగుచేయించాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ఆయన వెంట జనజాగృతి ప్రోగ్రాం మేనేజర్ రాంప్రసాద్, సిబ్బంది ఉన్నారు.



# ఎస్‌జీఎఫ్ జిల్లా అథ్లెటిక్స్ జట్టు ఎంపిక



**అనంతపురం -నవభూమి:** ఎస్‌జీఎఫ్ జిల్లా అథ్లెటిక్స్ జట్టును ఎంపికచేశారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన (ఎస్‌జీఎఫ్) అండర్-17 బాల, బాలికల అథ్లెటిక్ క్రీడాకారుల ఎంపిక పోటీలను శుక్రవా రం స్థానిక ఆర్ట్స్ కళాశాల మైదానంలో నిర్వహించారు. ఉమ్మడి జిల్లాలోని 14 నియోజకవర్గాల నుంచి 500మందికిపైగా క్రీడాకారులు హాజరయ్యారు. పరుగు, లాంగ్‌జంప్, హైజంప్, షాట్‌పుట్ పోటీలు నిర్వహించారు. ఎంపికైన వారు త్వరలో శ్రీకాకుళంలో నిర్వహించే రాష్ట్రస్థాయి ఎస్‌జీఎప్ అథ్లెటిక్ పోటీలకు ప్రాతినిధ్యం వహిస్తారని రెండు జిల్లాల ఎస్‌జీఎఫ్ సెక్రటరీలు సుగుణమ్మ, మొరార్జీయాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పీడీలు అక్కులప్ప, వేణుగోపాల్, జగదీశ్వరయ్య, జగన్మోహన రెడ్డి, తిమ్మరాజు పాల్గొన్నారు.

# ఆదర్శ నియోజకవర్గమే లక్ష్యం

**ధర్మవరం-నవభూమి:** నియోజకవర్గాన్ని ఆదర్శ వంతంగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత మనందరిపై ఉందని రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ అధికారులకు సూచిం చారు. శుక్రవారం ధర్మవరం ఎన్డీఏ క్యాంప్ కార్యాలయంలో నియోజక వర్గంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై అన్నిశాఖల అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నియోజకవర్గంలో సమస్యలు గుర్తించి వేదికలు అందజేయాలని ఆదేశించారు. జిల్లాలో ఎక్కడా తాగునీటి సమస్య తలెత్తకుండా త్వరితగతిన చర్యలు తీసుకోవాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాలు అర్హుల కు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. 15వ ఆర్థిక సంఘం నిధులు ఎలా ఖర్చుపెడుతున్నారో.. ఏ రంగాలకు ఎలా అమలు చేస్తున్నారో నివేదిక ఇవ్వాలన్నారు. నియోజకవర్గం అంతటా సురక్షిత నీటిని సరఫ రా చేయాలన్నారు. సమావేశంలో డీఆర్‌డీ పీడీ నరసయ్య, డ్వామా పీడీ విజయేంద్రప్రసాద్, నోడల్ ఆఫీసర్ శివారెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారి మల్లికార్జునప్ప, ఆర్‌అండ్‌బీ ఎస్‌ఈ సంజీవయ్య పాల్గొన్నారు. సమస్యలు పరిష్కరించండి బత్తలపల్లి: రాష్ట్రంలో వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యలు పరిస్కరించాలని మంత్రి సత్యకుమార్‌కు తెలుగునాడు వైద్యాశాఖ పారా మెడికల్ యునియన నాయకులు వినతి పత్రం అందజేశారు. వైద్యశాఖలో తీవ్ర గందరగోళానికి కారణమైన జీఓ నెంబర్ 143-32 రద్దు చేయాలని కోరారు. వైద్యఆరోగ్యశాఖలో కాంట్రాక్ట్ సిబ్బందిని రెగ్యులర్ చేయాలని, సచివాలయంలో పని చేస్తున్న ఏఎనఎంలను హెల్త్ డిప్టామెంటులో విలీనం చేయాలని కోరారు. ఈ కార్యక్రమములో జిల్లా అధ్యక్షుడు రాజశేఖర్, తిరుపాల్‌నాయక్, నరేంద్రరెడ్డి నిర్మలా పాల్గొన్నారు.

